2 లో..



భువనగిరి పట్టణ అభివృద్దే తన ప్రధాన లక్ష్యం

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 24 సెప్టెంబర్ 2025 పేజీలు : 14




హాస్పిటల్స్,రోగ నిర్ధారణ కేంద్రాలు నిబంధనలు

# పాటిస్తేనే అనుమతులు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ (డి ఆర్ ఏ )కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,పి సి పి ఎన్ డి టి యాక్ట్ ల నియమ నిబంధనలు పాటించే వాటికి మాత్రమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు.దరఖాస్తు చేసుకున్న వారం లోపల తాత్కాలిక అనుమతి ఇచ్చి తదుపరి క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి హాస్పటల్లో,రోగ నిర్ధారణ కేంద్రాలలో అన్ని నియమ నిబంధనలు పాటిస్తే శాశ్వతంగా అనుమతి ఇవ్వాలని సూచించారు ఏమైనా నిబంధనలు పాటించకపోతే నోటీసులు జారీ చేసి కారణాలు తెలుపుతూ తిరస్కరించాలని మరోసారి దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం ఇవ్వాలని తెలిపారు.డాక్టర్స్ హాస్పిటల్ లో కన్సల్టెంట్ గా పనిచేస్తున్నారా సొంత యజమానిగా...మిగతా 2లో




## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనండి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**

ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు శ్రీ సంతోషిమాత దేవాలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాల్సిందిగా కోరుతూ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కే నరసింహ కు సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు,గోపారపు రాజు,గుండ శ్రీనివాసులు,బచ్చు పురుషోత్తం లు కలసి ఆహ్వాన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ త్వరలో అమ్మవారినీ దర్శించుకుంటామని తెలిపారు.



2 లో..

## సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి జిల్లా ఎస్పీ

హెూమ్ గార్డ్స్ సిబ్బందికి ఎల్లప్పుడు అండగా ఉంటామ్
జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

## నల్గొండ గడ్డ అంటేనే కాంగ్రెస్ పార్టీకి అడ్డా

**కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలం**
**30 ఏళ్లుగా నన్ను అక్కున చేరుకున్నారు.**
**ఏమిచ్చినా మీ ఋణం తీర్చలేనిది**
**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలి**
**మీరే నా బలం మీరే నా బలగం**
**రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి)**

నల్లగొండ గడ్డ అంటేనే కాంగ్రెస్ పార్టీకి అడ్డ అని కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మీరే నా లీడర్లు మీరే నా క్యాడర్ మీరే నా బలం నా బలగం అన్నీ మిరే ఏ సమయంలోనైనా నాకు తోడుగా నా వెన్నంటే ఉంటూ 30 ఏళ్లుగా నన్ను ...మిగతా 2లో






2 లో..

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక పర్యటన
రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

# భువనగిరి పట్టణ అభివృద్దే తన ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి,సెప్టెంబర్ 23

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం జగ్దేవ్ పూర్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు గారు, మున్సిపల్ కమీషనర్ రామలింగం మున్సిపల్ డిఈ, ఇతర అధికారులు పాల్గోన్నారు.ఈ సందర్భంగా జగదేవ్ పూర్ చౌరస్థా నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు కాలి నడకన తిరిగి రోడ్లను పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతు న్నాయని,ఎక్కువ వర్షాలు పడి గుంతలు ఏర్పడి ప్రణాలు పోతున్నాయని.గత వారం రోజుల క్రితం అధికారులతో మరియు,భువనగిరి పుర ప్రముకులతో అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి,దీనిపై ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు.అదే విధంగా రోడ్డు వెంబడి ఆక్రమించి ఉన్న షాప్ లు తీసేయాలని,జీవనోపాది కోల్పోకుండా, అంతకు ముందు నిర్మించి ఉన్న షాప్ లు అలానే ఉంటాయన్నారు .ప్రధానంగా ప్రమాదాలు,ట్రాఫిక్ జాం ఎక్కడైతే జరుగుతు న్నాయో ఆ ప్రాంతం అంతా రోడ్డు విస్తరణ జరిగిందన్నారు. కాంక్రీటింగ్,బీటీ వేయాల్సి ఉందని.రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్,గ్రిల్స్,ఫుట్ పాత్ ఏర్పాటుచేసి ఇబ్బందులు కలగకుండా అధునాతనంగా భువనగిరిని,పట్టణాన్ని సుందరీకరణ చేస్తామని,ప్రతీ రోడ్డును విస్తరణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

## ఆకస్మిక పర్యటన

## రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు

ఆలేరు, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి): వైద్య వృత్తి పవిత్రమైందని, విధులలో నిర్లక్ష్యం వహించరాదని,వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలోని పల్లె దవఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ పేషెంట్లకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. రోజు వారీగా ఎంతమంది పేషెంట్లు వస్తున్నారో, వారు ఏ సమస్యలతో వస్తున్నారో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, రిజిస్టర్లు పరిశీలించారు. ఇటీవల జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో విషజ్వరాలు, అంటువ్యాధులు ఉన్నాయా అని పరిశీలించారు. ఈ నెలలో ఎన్ని డెలివరీలు జరిగాయో, గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ చెకప్ జరుగుతోందా, పిల్లలకు సమయానికి వ్యాక్సిన్ వేస్తున్నారా అని విచారణ చేశారు. ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి ఒక గర్భిణి ఈ దవాఖానలోనే డెలివరీ అయిందని ఎంఎల్ఎచ్‌పి కలెక్టర్‌కి వివరించారు.ఈ తనిఖీలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హాస్పిటల్స్,రోగ నిర్దారణ కేంద్రాలు నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

(మొదటి పేజీ తరువాయి)



ఉన్నారా అనుమతి తీసుకున్న డాక్టర్లు మాత్రమే పని చేస్తున్నారా లేదా వారి స్థానం లో ఎవరైనా పని చేస్తున్నారా డాక్టర్ ఒక హాస్పిటల్ లో పని చేస్తున్నారా లేక ఇంకా ఎక్కడైనా పని చేస్తున్నారా అలాగే వారి యొక్క సమయపాలన తెలియజేయాలని తెలిపారు.రోగ నిర్ధారణ కేంద్రాలలో అర్హత ఉన్న వారికి మాత్రమే అనుమతి ఇవ్వాలని అలాగే రిపోర్టులపై కచ్చితంగా డాక్టర్ సంతకం చేయాలని,స్కానింగ్ సెంటర్లలో నిపుణులైన రేడియాలజిస్టుల ఉండాలని,ఎవరైనా నిబంధనలు అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ఎక్కడైనా అర్హత లేని వారు వైద్యం చేసిన లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు.ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు,డిఎంహెచ్వో పి చంద్రశేఖర్,ప్రోగ్రాం అధికారులు జి చంద్రశేఖర్,నాజియా,కోటిరత్నం,డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి,మీడియా అధికారి సంజీవరెడ్డి తదితరులు హాజరైనారు.

# సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి జిల్లా ఎస్పీ

## హెూమ్ గార్డ్స్, స్పెషల్ పార్టీ సిబ్బందికి రెయిన్ కోట్స్, కిట్ బ్యాగ్స్ అందజేత

## హెూమ్ గార్డ్స్ సిబ్బందికి ఎల్లప్పుడు అండగా ఉంటామ్

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్



నల్గొండ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి)

సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా జిల్లాలో పని చేస్తున్న హెూమ్ గార్డులు,స్పెషల్ పార్టీ సిబ్బందికి వర్షాకాలం,చలికాలల దృష్ట్యా విధినిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ఉలెన్ జాకెట్స్ , రెయిన్ కోట్స్, కిట్ బ్యాగ్స్, జంగిల్ ప్యాచ్ లను జిల్లా ఎస్పీ సిబ్బందికి అందజేయడం జరిగింది.ఈ సందర్భ ంగా ఎస్పీ మాట్లాడుతూ...వర్షాకాల, చలికాలంలో సిబ్బందికి విధినిర్వహణలో ఎలాంటి ఇబ్బందుకు కలగకుండా వారి సంక్షేమమే లక్ష్యంగా సక్రమంగా విధులు నిర్వహించేల ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. పోలీస్ శాఖలో భాగమై విధినిర్వహణలో క్రమశిక్షణగా విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ సిబ్బందికి ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,హెూమ్ గార్డ్ ఆర్.ఐ శ్రీను,అడ్మిన్ ఆర్.ఐ సంతోష, ఆర్.ఎస్. ఐ లు కళ్యాణ్ రాజ్, రాజీవ్, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు హెూమ్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# నల్గొండ గడ్డ అంటేనే కాంగ్రెస్ పార్టీకి అడ్డా

(మొదటి పేజీ తరువాయి)

అక్కున చేరుకున్నారు. ఏమిచ్చినా మీ ఋణం తీర్చలేనిది." అంటూ ముఖ్యనాయకుల సమావేశంలో భావోద్వేగానికి లోనయ్యారు. మంగళవారం నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలతో, ప్రజా చైతన్యం తో ఏర్పడిన ప్రభుత్వం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ,పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు ప్రతి వర్గానికీ అండగా నిలుస్తుందని గుర్తు చేస్తూ, భవిష్యత్తు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.అభివృద్ధిలో నల్గొండ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని,ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత మీదేనని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తానని విద్యా,వైద్యంలో ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు వేగంగా జరుగుతున్నాయని, 9నెలల్లో అందుబాటులోకి రానుందని తెలిపారు.మహాత్మా గాంధీ యూనివర్సిటీలో లాఫార్మసీ కోర్సులు అందుబాటు లోకి తెచ్చామని అన్నారు. ఎస్ ఎల్ బి సి సొరంగం నూతన టెక్నాలజీతో 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. డిండి,బ్రాహ్మణ వెల్లెంల పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామన్నారు. కెనాల్ లైనింగ్ పనులు వేగంగా పూర్తి చేస్తామని,చెరువులు నింపి రైతాంగానికి బాసటగా నిలుస్తామని అన్నారు. రోడ్లు, కాలువలు,కాలేజీలు, హాస్పిటల్స్, ప్రాజెక్టులు ఏది చూసినా నల్లగొండ మోడల్ అనేలా చేస్తానని మాటిస్తున్నానని అన్నారు. పేదలు, రైతులు అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా 100శాతం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలనీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అన్ని స్థానాలు గెలిపించి తనకు గిఫ్ట్ గా ఇవ్వాలని మీ ఏగిఫ్ట్ కావాలో నాకు వదిలేయండి అని మంత్రి భరోసా కల్పించారు. బిఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయిందని,అది మునిగిపోయే నావానేను ఎప్పుడో చెప్పానన్నారు. కవిత బిఆర్ఎస్ హయాంలో అవినీతి జరిగిందని చెప్తుందని.వారి అవినీతికి అంతే లేదని,కాళేశ్వరం, ధరణి పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని దుయ్యబట్టారు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులు, ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం ఇస్తూ పేదల కడుపు నింపుతున్నామని, 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల గృహజ్యోతి ఉచిత విద్యుత్ ఇస్తున్నా మని అన్నారు. లక్షల కోట్లు అప్పు మనమీద పెట్టిన,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని అన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కనగల్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మాడుగులపల్లి మాజీ జెడ్పిటిసి సైదులు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలి

### బట్టుపల్లి అనురాధ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి

**భువనగిరి,సెప్టెంబర్ 23**



(ప్రజాజ్యోతి)పొదుపు సంఘాలతో సంబంధం లేకుండా,మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి,బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా పండుగ సందర్భంగా మహిళలకు ఇస్తామన్న చీరలను పొదుపు సంఘా ల మహిళలకు,మాత్రమే చెప్పడం సరైనది కాదని చాలామంది మహిళలు పొదుపు సంఘాలలో లేరని వారిని కూడా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకోవాలని ప్రతి ఒక్క మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు చేనేత చీరలు పంపిణీ చేస్తామని చెప్పి నాసిరకమైన టువంటి చీరలను ఇచ్చిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరను ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలని కోరారు.

# టీ మాస్టర్ గా చేరి... 80లక్షలు కొట్టేసిన కేటుగాడు

### భారీ చోరీ చేదించిన పోలీసులు

### ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు, 66.50 లక్షలు రికవరీ

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ






**మిర్యాలగూడ, సెప్టెంబర్ 23,( ప్రజాజ్యోతి ):**

టీ మాస్టర్ గా చేరి... పక్కా ప్రణాళికతో 80 లక్షల భారీ చోరీకి పాల్పడ్డాడు అంతర్ రాష్ట్ర కేటుగాడు. ఎలాంటి ఆధారాలు దొరకకుండా జరిగిన ఈ దోపిడీని ఛాలెంజ్ గా తీసుకొని కేసును చేదించిన పోలీసులు ముగ్గురు అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్టు చేసి వారి వద్ద 66.50 లక్షలు రికవరీ చేశారు. మంగళవారం మిర్యాలగూడ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్. ఈనెల 6వ తారీఖున పట్టణంలోని వైష్ణవిగ్రౌండ్ రెస్టారెంట్ లో 80 లక్షలను గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారని వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజస్థాన్ రాష్ట్రం జాలూరు జిల్లా, రానివాడ మండలం కోర్క గ్రామానికి చెందిన మహమ్మద్ రహీమ్ ఖాన్ టీ మాస్టర్ గా వైష్ణవి హోటల్ కొంత కాలం పని చేశాడు. ఆ సమయంలోనే రెస్టారెంట్ కి సంబంధించిన లావాదేవీల వివరాలు, డబ్బులు దాచి పెట్టె చోటును గుర్తించాడు. భారీ మొత్తంలో నగదు నిలువ చేస్తున్నట్టు గుర్తించి ఎలాగైనా కొట్టేయాలని భావించి, తన మిత్రులైన పాత నేరస్తులు రాజస్థాన్కు చెందిన ఇక్బాల్ ఖాన్, లాలూ ఖాన్ లను పిలిపించి ప్రస్తుతం రహీంఖాన్ ఉంటున్న జగ్గయ్యపేట దుర్గా కాలనీ లో పదకరచన చేశారు. చోరీ వ్యూహంలో భాగంగా 5వ తారీఖున బైక్ పైన మిర్యాలగూడ చేరుకొని, రాత్రి ఒంటి గంట సమయంలో డబ్బును తస్కరించి బైక్ పై ఉడాయించారు. చోరీచేసిన సొత్తులో కొంత తమ వెంట స్వగ్రామానికి తీసుకువెళ్లి, మిగిలిన సొత్తును జగ్గయ్యపేట దుర్గ కాలనీలోని ఇంటిలో దాచిపెట్టారు. తమ వెంట తీసుకుపోయిన ధనాన్ని జల్సాలకు ఖర్చు చేసుకొని మిగిలిన ధనాన్ని తీసుకుపోయేందుకు మంగళవారం జగ్గయ్యపేటకు వస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నగదు తో పాటు, చోరీకి వినియోగించిన బైకు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకొని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో చకచక్యంగా కేసును ఛేదించిన వన్ టౌన్ సిఐ ఎం నాగభూషణరావు, హాలియా సీఐ సతీష్ రెడ్డి, టూ టౌన్ సిఐ సోమ నరసయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, ఎస్సై డి విజయకుమార్, హెడ్ కానిస్టేబుల్ జి విష్ణువర్ధనగిరి, కానిస్టేబుల్ రాంప్రసాద్ వహీద్ పాషా వెంకట్ సాయి విజయ్ ఫయాజ్ పుష్పగిరి మహేష్ జునైత్ దస్తగిరి నల్లగంతుల శ్రీను గద్దెల హుస్సేన్ లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు. రివార్డు అందజేశారు.

# ఎమ్మెల్యేకు రైతుల పాలాభిషేకం

### చెరువులు నిండడంతో రైతులు ఎమ్మెల్యే బీర్ల ఐలన్నకు పాలాభిషేకం

**ఆలేరు, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)**

: జై యజ్ఞం ఫలితంతో తమ గ్రామాలలో చెరువులు నిండుగా నిండడంతో సంతోషం వ్యక్తం చేస్తూ రైతులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు పాలాభిషేకం చేశారు. ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామంలో జలయజ్ఞం ఫలితంగా చెరువులు నిండడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అశ్వరాయపల్లి ప్రాజెక్టు నుండి టంగుటూరు చెరువు నిండి అలుగు పోసి, శారాజిపేట గ్రామం అడ్లూరు చెరువు 250 ఎకరాలు నిండి అలుగు పోసి చివరగా తూర్పుగూడెం చెరువు నిండిపోవడంతో గ్రామ రైతులు, ప్రజలు ఆనందోత్సాహాలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు, మత్స్యకారులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న కృతజ్ఞతగా పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని మురళి, మాజీ సర్పంచ్ వంగాల శ్రీశైలం, మత్స్య శాఖ అధ్యక్షులు తమ్మలి సత్యనారాయణ, బండి రాములు, చంద్రగిరి బాలయ్య, వంగాల బాలయ్య, ఏదుల రాములు, ఏదుల నరసింహులు, సుదగాని సురేష్, మాదాని దొరినిస్, బల్తరాజు, ఎంద్రు వెంకటేష్, కాటిన్నయ్య, అందె నరేష్, దూపటి మల్లేష్, బండి శేఖర్, చంద్రగిరి ఎలందర్, తమలి వంశీ, అందె నిఖిల్, అందె నర్సింగ్ రావు, మండల ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నోముల శివ, మండల సోషల్ మీడియా కన్వీనర్ అందె అఖిల్ పాల్గొన్నారు.





# సాయిగౌతమి జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.విద్యార్థులు,అధ్యాపకులు కలిసి చేసిన కోలాటాలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆ కళాశాల కరస్పాండెంట్ ఎం.భగవాన్ రెడ్డి,ప్రిన్సిపాల్ వై.లక్ష్మయ్య గౌడ్,డైరెక్టర్ టీ.సోమిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు.బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని కొనియాడారు.ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు.తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.తెలంగాణ ఆడపడుచులు అందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అన్నారు.విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలి

### తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన చేనేతలు

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) : చేనేత కార్మికులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని సంస్థాన్ నారాయణపురం మండలం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ని చేయూత కార్మికుల కోరారు. మంగళవారం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సింగం కృష్ణ, గంజి వెంకటేశం, ఏలే నరసింహ, విడం వెంకటేశం, పగిడిమర్రి విష్ణు, గంజి వేణు, వంగరి వెంకయ్య పాల్గొన్నారు.



# తగ్గించిన జీఎస్టీ రేట్లకు అనుగుణంగా ధరలు తగ్గించాలి:పి.వై.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్

**ఆలేరు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**

కిరాణా షాపుల్లో నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017 నుండి ప్రజలపై జీఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక భారం మోపిందని, ఇటీవల జీఎస్టీ రేట్లలో మార్పులు చేసి 18% మరియు 12% ఉన్న వస్తువులను 5% కి, 5% ఉన్న వస్తువులను సున్నా శాతానికి తగ్గించారని, అయినప్పటికీ వ్యాపారులు కొత్త రేట్లను అమలు చేయకపోవడం ప్రజలకు నష్టం కలిగించే విషయం అన్నారు. దసరా పండుగ సమీపిస్తున్నందున ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోళు చేస్తారని, వ్యాపారులు ధరలను తగ్గించకపోతే సాధారణ, మధ్యతరగతి మరియు పేద ప్రజలు నష్టపోతారని కుమార్ తెలిపారు. వ్యాపారులు వెంటనే ధరలు తగ్గించి వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చాలని, లేని పక్షంలో




పి.వై.ఎల్ తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మరుజొడు సిద్దేశ్వర్, కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్దులు, చెకిలం వెంకటేష్, సహాయ కార్యదర్శి వడ్లకొండ నాగరాజు, చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు కుండే బీరయ్య, చెకిలం కుమారస్వామి, దడిగే కృష్ణ, ఆకుల కృష్ణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ చిరుమర్తి ఉపేందర్ జన్మదిన వేడుకలు



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన చిరుమర్తి ఉపేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, బ్రాహ్మణ వెల్లంల ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, చిరుమర్తి అశోక్, జక్కలిపరమేష్,చిరుమర్తి చంద్రశేఖర్ , బుడిగి స్వామి, చిరుమర్తి యాదయ్య, రమేష్, బుర్రి మల్లేష్ పాల్గొన్నారు.

# లక్ష్మీపారా మెడికల్ కళాశాలలో మూడోరోజూ ముద్దపప్పు బతుకమ్మ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ సందర్భంగా లక్ష్మి పారా మెడికల్ అండ్ తిరుమల స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో వేడుకలను మంగలవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీలు సేకరించిన తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి ఒక చోట చేరి కోలాటాలతో నృత్యాలు చేస్తూ పాటలు పాడారు.అనంతరం మిని ట్యాంక్బండ్ సద్దుల చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శాతరాజుపల్లి రాము మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపమైన బతుకమ్మ గొప్పతనం ప్రతి విద్యార్థినికి తెలిసేలా ప్రతి యేటా గత పదేళ్ళుగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చిలువేరు రమేష్,కంచర్ల రాము, అధ్యాపకులు సరిత,హుస్సేన్,దీపిక, అనూష,కల్యాణ్, ఉపేంద్ర,ఉపేందర్, మమత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్ఎంపీ పీఎంపీల మండల కమిటీ ఎన్నిక.

**నాగారం సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి.**



తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీని మంగళవారం తెలంగాణ ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగారం మండల అధ్యక్షులుగా తిగుళ్ల ప్రశాంత్ ప్రధాన కార్యదర్శిగా తంగేళ్ల వెంకన్న ఉపాధ్యక్షులుగా జి వెంకన్న ఎం రాజు కోశాధికారిగా జి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులుగా బి యాదగిరి గౌరవ సలహాదారులుగా కే సోమయ్య సహాయ కార్యదర్శిగా ఎం మహేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా డీ లక్ష్మణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూచించారు. గత ప్రభుత్వం ఆర్.ఎం.పి లను గుర్తించిన విషయం టీఎంసీ అధికారులు గుర్తించకపోవడం బాధాకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి రాజేందర్ కోశాధికారి జయ లక్ష్మణ్ జిల్లా ఆర్గనైజర్ రాజబాబు రెడ్డి జోనల్ ఇంచార్జ్ ఉపేందర్ కోశాధికారి పి శేఖర్ వివిధ గ్రామాల ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# 51మందికి వైద్య పరీక్షలు

## స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులుడా. స్రవంతి

**పాలకవీడు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి)**



ఆరోగ్య వంత మైన మహిళా శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు నేరెడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్త్రీ ల ప్రత్యేక వైద్య నిపుణులు అయిన డా. స్రవంతి వచ్చి దాదాపు 51 మంది రోగులను పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ సల్వాది శ్రీనివాస్, సూపర్ వైజర్లు ధనమ్మ, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# 35వ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు జట్ల ఎంపిక

హాలియా,సెప్టెంబర్23(ప్రజా జ్యోతి): ఈనెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా దుక్కల్ లో జరిగే 35 వ సబ్ జూనియర్ తెలంగాణ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు బాల,బాలికల జట్లను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు భూలోకరావు, కర్తయ్యలు మంగళవారం ప్రకటించారు.బాలికల జట్టు.. సాయి అభిజ్ఞ (తిరుమలగిరి), దేవి శ్రీ (కుర్మేడు) చందన( చింతపల్లి), లక్ష్మి (పెద్దమునిగల్), వైష్ణవి (నల్లగొండ), అనుత్న (హాలియా), అక్షర (దేవరకొండ), క్రీడాకారులు ఎంపికయ్యారు.

# మన కాకతీయ టయోటా దసరా మహోత్సవలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**

మన కాకతీయ టయోటా ఖమ్మం కార్ షోరూమ్ మహా గ్రామీణ మహోత్సవం మన సూర్యాపేట పట్టణంలో 22,23 మరియు 24 వ తేదీలలో టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన,పాత బస్టాండ్ రోడ్,నందు నిర్వహించు చున్నారు.పట్టణంలో ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా మన ప్రియతమ సూర్యాపేట ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఎస్బిఐ రీజినల్ మేనేజర్ మోహన్ కుమార్ దినేష్ కుమార్ పట్టణ ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి కాకతీయ టయోటా సిబ్బంది




మరియు సూర్యాపేట లో ఉన్న అన్ని రకాల బ్యాంకర్లు మరియు కారు ఫైనాన్స్ సిబ్బంది పాల్గొన్నారు.మన కాకతీయ టయోటా కార్ షోరూమ్ వారు మన సూర్యాపేట పట్టణ ప్రజల సౌకర్యం కోసం అన్ని రకాల మోడల్ కార్లను అందుబాటులో ఉంచారు.మరియు అన్ని రకాల కార్లపై ఒక లక్ష వరకు డిస్కౌంట్లు కూడా కల్పిస్తున్నారు.మరియు అన్ని రకాల కార్లపై ఫైనాన్స్ సౌకర్యం %౦% ఎక్స్ఛేంజ్ సౌకర్యం కూడా కల్పిస్తున్నారు.ప్రతి ఒక్క కార్లపై భారీ జీఎస్టీ తగ్గింపు ధరలు మరియు ఆఫర్లు అందుబాటులో కూడా కలవు.గవర్నమెంట్ టీచర్లు మరియు గవర్నమెంట్ ఉద్యోగులకు ప్రత్యేకమైన ఆఫర్ గలవు.కావున ఇట్టి అద్భుతమైన అవకాశాన్ని మన సూర్యాపేట ప్రజలు ఉపయోగించుకోగలరని మనవి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకతీయ టయోటా , సూర్యాపేట.



# వైద్య శిబిరంలో 212 మందికి పరీక్షలు, మందులు పంపిణీ

**– జిల్లా ఉప ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద**





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య నిపుణులచే క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ శిల్ప, జనరల్ మెడిసిన్ డాక్టర్ నీతు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎతిరాజ వల్లి, కంటి వైద్యులు డాక్టర్ అశ్రిత ప్రత్యేక వైద్య శిబిరము నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద పర్యవేక్షించారు. ఈ వైద్య శిబిరంలో 212 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధి కారి డాక్టర్ శ్రీవాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ నరసింహారెడ్డి, పోతా రెడ్డి, సూపర్వైజర్లు శ్రీనివాస్ అరుంధతి శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమం కోసమే ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన

**మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్**

హాలియా,సెప్టెంబర్23(ప్రజా జ్యోతి) : ముస్లింల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని నాగార్జునసాగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పేరుతో ఒంటరి మహిళలు,వితంతువులు, విడాకులు తీసుకున్న వారు అనాథ మహిళలకు రూ.50000 ఆర్థిక సహాయం అందించనుంది. రేవంతన్నా కా సహారా కింద ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన వర్గాలకు రూ.లక్ష గ్రాంట్



తో మోపైడ్స్ ఇవ్వనుంది.అర్హులు అక్టోబర్ 6 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రెండు పథకాలను ముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ రెండు స్కీములు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయన్నారు.పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయన్నారు.మహిళలు చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇందిరమ్మ యోజన తోడ్పడుతుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చి వెంటనే అమలు చేసే నాయకుడని కొనియాడారు. మైనార్టీలంతా రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఋణపడి ఉండాలన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు నార్కట్ పల్లి గ్రామ ప్రజలపై ఉండాలి..జాల సైదులు మంజుల

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో దసరా గుడి వద్ద నిర్వహించిన శ్రీ దుర్గా దేవి శరన్న నవరాత్రుల ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాల మంజుల సైదులు యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ దుర్గామాత ఆశీస్సులు నార్కెట్ పల్లి గ్రామ ప్రజలపై ఉండాలని రైతులు సంతోషంగా ఉండాలని పాడిపంటలు బాగా పండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, నార్కట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ గౌడ్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, జిల్లా మహేష్, బకరం, జానీ, వడ్డేపల్లి నాగరాజు, మంద సుధాకర్, మండలంలోని భవాని స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థి గణేష్ చొరవతో పాఠశాలకు 150 కుర్చీల విరాళం



**ఆలేరు, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

చిన్నతనంలో తాను అభ్యసించిన పాఠశాలలకు గ్రామానికి చెందిన గణేష్ 150 కుర్చీలను విరాళంగా అందజేశారు. ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన చింతకింది గణేష్ చర్లపల్లిలోని ఐకామ్ టెలి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తూ తన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కుర్చీలు అవసరమని కంపెనీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేయగా స్పందించిన కంపెనీ యాజమాన్యం సుమారు 150 కుర్చీలను పాఠశాల విద్యార్థుల కోసం విరాళంగా అందజేసింది. ఈ సందర్భంగా టంగుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ ఐకామ్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంలోని పాతూరి రామారావు కు కృతజ్ఞతలు తెలుపుతూ, కుర్చీలు గ్రామానికి తీసుకువచ్చిన చింతకింది గణేష్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎలగందుల రాములు, చింతకింది వెంకట ఋషి, బట్టికాడి శ్రీను, భూపెల్లి రాజు, కల్లెపు శ్రావణ్, షాపురం సంపత్, కందుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.సంతోషం వ్యక్తం చేసిన పాఠశాల సిబ్బంది: గతంలో తమ పాఠశాలలో చదివిన విద్యార్థి స్కూలుకు తాను పనిచేస్తున్న యాజమాన్యాన్ని ఒప్పించి కుర్చీలు అందజేసిన చింతకింది గణేష్ కు, చేసిన విజ్ఞప్తికి వెంటనే స్పందించి తమకు కుర్చీలు అందజేసిన ఐకాన్ టెలి ప్రైవేట్ లిమిటెడ్ యాజవాని పాతూరి రామారావు కు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైస్ మిల్లు యజమానులతో ఆదనపు కలెక్టర్ వీరరెడ్డి సమావేశం

**భువనగిరి సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

రోజున రాబోయే వానాకాలం 2025-26 యొక్క వరిధాన్యం కొనుగోళ్ల విషయమై, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టరు వీరారెడ్డి రైస్ మిల్లు యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అందరు రైస్ మిల్లర్లు అగ్రిమెంట్లు మరియు బ్యాంక్ గ్యారెంటీలు ఖచ్చితంగా సమర్పించవల సినదిగా ఆదేశించారు. ఇవ్వని యెడల వరిధాన్యం కేటాయించబడదని సూచించారు. ప్రభుత్వ ఆదేశముల మేరకు ప్రతి మిల్లువారు మిల్లు యొక్క సామర్ధ్యంలో కనీసం 50% ప్రభుత్వ ధాన్యంను తీసుకుని మిల్లింగ్ చేయవలసియుంటుంది. లేనియెడల సదరు మిల్లు యొక్క అన్ని రకాల అనుమతులు రద్దు చేయటం జరుగుతుంది. తదుపరి ఖరీఫ్ 2024-25 యొక్క సిఎంఆర్ డెలివరీ 83% పూర్తి అయినందున, మిగిలిన సిఎంఆర్ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజరు, పౌరసరఫరాల సంస్థ, సహాయ పౌరసరఫరాల సంస్థ, మరియు మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి చొరవతో బునాదిగాని కాలువ గండి పూడ్చివేత

**వలిగొండ సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో గల బునాది గాని చెరువులోకి వచ్చే కాలువకు ఎర్రబెల్లి సమీపంలోని నార్లకుంట వద్ద గండి పడటంతో ఈ విషయాన్ని రైతులు వెంటనే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో ఎమ్మెల్యే కుంభం ఆదేశాలతో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,రెడ్ల రేపాక మాజీ ఎంపిటిసి గాడిపల్లి యాదయ్య ఆధ్వర్యంలో జెసిబిలతో గండి పడిన ప్రాంతాన్ని గత రెండు రోజులుగా నిరంతరం శ్రమించి పూడ్చివేశారు.దీంతో కాల్వ ద్వారా,చెరువు ద్వారా సాగునీరు ఉపయోగించుకునే రైతులంతా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి: చెక్క వెంకటేష్ డిమాండ్

**ఆలేరు, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**



గ్రామీణ ప్రాంత కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాకారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన చెక్క వెంకటేష్, సమాజంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని, ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డులు, ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. గ్రామాల్లోని కోలాటం కళాకారులకు రవీంద్రభారతిలో జరిగే సద్దుల బతుకమ్మ వేడుకల్లో, అలాగే శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రదర్శనల అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కళాకారులకు ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పార్వతమ్మ, కంది రేణుక, అంతి అనిత, కళ్ల ఉపేంద్ర, కంటి మహేంద్ర, పుట్టా లలిత, పుట్ట అనిత, గాలమ్మ, శోభ, రాములమ్మ, ఉపేంద్ర, రాని, లావణ్య, యాదమ్మ, లక్ష్మి నరసింహ, పూలమ్మ, మంజుల, బుచ్చమ్మ, విజయ, శారద, మమత, రేణుక, అనిత తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు 80గ్రాముల వెండి కిరీటం బహుకరణ



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని రెవణపల్లి గ్రామంలో శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గా అమ్మవారికి భక్తులు చెక్క చంద్రకళ-బసవరాజు ముదిరాజ్ కుమారులు భాను ముదిరాజ్, సాయి ప్రకాష్ ముదిరాజ్ 80గ్రాముల వెండి కిరీటాన్ని బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుర్గ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోదాస్ అనిల్ ముదిరాజ్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యపై విద్యార్థులకు శిక్షణ



**గరిడేపల్లి,సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి):**

మండలంలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు వృత్తి విద్య కోర్సులైన అగ్రికల్చర్ లో భాగంగా మంగళవారం క్షేత్ర పర్యటన నిర్వహించారు.పాఠశాల లో విద్యార్థులు చదువుతున్న కోర్సుకు సంబంధించిన విషయాలపై అవగాహన పెంచుకునేందుకు ఈ శిక్షణలో పాల్గొంటున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె ప్రసన్నకుమారి తెలిపారు.విద్యార్థులు నర్సరీ మేనేజ్మెంట్లో భాగంగా,షెడ్ నెట్, ప్రోత్రేస్,నర్సరీ బెడ్లను విద్యార్థులు పరిశీలించారు.స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ప్రయోగ పూర్వక పరిజ్ఞానం అందించేందుకు విద్యార్థుల కోసం ఇంటర్నెట్ షిప్ నిర్వహిస్తున్నట్లు ట్రైనర్ టి శ్రీను తెలిపారు.విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై నివేదిక సిద్ధం చేస్తారని ఆయన తెలిపారు.

## కార్మికులు నవీన్ మృతి పై నిజ నిర్ధారణకు వెళ్లిన సిఐటియు జిల్లా బృందాన్ని అడ్డుకున్న పోలీసులు

**డి సి ఎల్ కార్మికుడు నవీన్ మృతి బాధాకరం**

**కార్మికులు పోలీసులపై దాడి చేయడం దురదృష్టకరం**

**కార్మికుని మృతికి డిసిల్ యాజమాన్యమే బాధ్యత వహించాలి**

**మృతి చెందిన కార్మిక కుటుంబానికి నష్టపరిహా రం 25 లక్షలు చెల్లించాల**

**పాలక వీడు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి)**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం భవానిపురం లోని దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో కార్మికుల నవీన్ మృతి పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్న సందర్భంలో సూర్యాపేట సిఐటి యు జిల్లా బృందం,జిల్లా అధ్యక్షులు కార్యదర్శు రాంబాబు,నెమ్మాది వెంకటేశ్వర్లు నాయకత్వంలో మంగళవారం రోజున ఫ్యాక్టరీ కి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంలో ఫ్యాక్టరీ లోపటికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని సి ఐ టి యు అధ్యక్షుడు రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు నిరసన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కార్మికులు నివసిస్తున్న కాలనీకి వెళ్తున్న సందర్భంలో పోలీసులు అడ్డుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు.పొట్టకూటి కోసం, బతుకు తెరువు కోసం వచ్చిన కూలీల సంక్షేమాన్ని చూడవలసిన బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యానికి లేదా అని ఆయన ప్రశ్నించారు.ఏ కార్మికులైన ఎలాంటి కవింపు చర్య లేకుండా పోలీసులపై దాడికి దిగరని, పోలీసుల అత్యుత్సాహమే ఈ సంఘటనకు కారణమని, అయినప్పటికీ ప్రజాస్వామ్యంలో శాంతి యుతంగా నిరసన తెలియజేసి ఉండాలని, కార్మికులు ఆవేశంతో పోలీసులపై దాడి చేయడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు.ఎక్కడి నుంచో వచ్చిన వలస కార్మికులను, పని ప్రదేశంలో ఉన్న కాలనీలో ఉన్న గార్డెనుగా యాజమాన్యం ఉంటుందని, వారికి అండగా నిలబడాలని, అది జరగకపోవడంతోనే ఈ సంఘటన జరిగిందని ఆయన వాపోయారు.చనిపోయిన కార్మికుని మృతి కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 1979లో అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయకపోవడం వలన ఇలాంటి పరిస్థితి వస్తుందని ఆ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, సిఐటి జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్, షేక్ యాకూబ్,ఒట్టేపు సైదులు, దిద్దికుంట్ల పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, దొంగల వెంకటయ్య, ఆర్లపూడి వీరభద్రం, నన్నే పొంగ రమేష్ పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ సాయం: 50 కిలోల బియ్యం పంపిణీ



**ఆలేరు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**

ఇటీవల అనారోగ్యంతో ఆలేరు పట్టణంలోని మూడవ వార్డుకు చెందిన మద్దెల యాదగిరి, పదకొండు వార్డుకు చెందిన పుప్పాల కిష్టయ్యలు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న , బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ల ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. మంగళవారం వారి కుటుంబ సభ్యులను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి పిల్లల తరఫున సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మాస్టర్ ఎజాస్, నాయకులు మల్లెల శ్రీకాంత్, జూకంటి సంపత్, 2వ వార్డు ఇంచార్జ్ కలకుంట్ల లోకేష్, కాసుల భాస్కర్, జెట్ట సిదులు, జల్లి నాగరాజ్, జావిద్, గడ్డమీది సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం లో పోషన్ అభియాన్ కార్యక్రమం

నాగారం సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి.

నాగారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీడీపీవో శ్రీజ పాల్గొని మాట్లాడుతూ బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడమే పోషణ అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ అవకాశాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆకుకూరలలో వేరుశనగల్లో ప్రోటీన్స్ విటమిన్లు అధికంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రమీల అంగన్వాడీ టీచర్లు హరిత రేణుక తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రం లో నిర్మించాలి.

నాగారం సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి.

నూతనంగా నిర్మించే ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రంలో నిర్మించాలని కోరుతూ ధర్మ సమాజ పార్టీ జిల్లా నాయకులు విజయరామరాజు మండల అధ్యక్షులు నాగార్జున మంగళవారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు నాగారం మండల కేంద్రంలో కాకుండా మరోచోట నిర్మిస్తే ధర్మ సమాజం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలో రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.



# అరెస్టు చేసిన ఉత్తర ప్రదేశ్ కార్మికులను తక్షణమే విడుదల చేయాలి

## పోలీసులు కార్మికుల కోసం గాలింపు చర్యలను నిలిపివేయాలి.

## చనిపోయిన కార్మికుడికి 25 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి.

## కంపెనీ వద్దకు ఎలాంటి సంఘాలు రావద్దంటూ మూడు రోజులపాటు ఆంక్షలు విధించడం అప్రజాస్వామికం.



**పాలకవీడు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**

డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో అవుట్ సోర్సింగ్ గా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ బలియా జిల్లాకు చెందిన వినోద్ అనే కార్మికుడు కంపెనీలో నిరంతరాయంగా వెదజల్లిన వాయు కాలుష్యం మూలంగానే శ్వాస తీసుకోలేని పరిస్థితికి నట్టబడి అస్వస్థకు గురై మృతి చెందాడని స్పష్టంగా అర్ధం అవుతుందని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. మంగళవారం నాడు పాలక వీడు మండలం జాన్ పహాడ్ కు దగ్గరలో ఉన్న డెక్కెన్ సిమెంట్ ఫ్యాక్టరీ లో సోమవారం నాడు కార్మికుడు మృతి చెందిన ఘటనను పరిశీలించడానికి ఐ ఎఫ్ టి యు బృందం సందర్శించడం జరిగింది. కార్మికుడు చనిపోవడంతో తోటి కార్మికులు చనిపోయిన కార్మికుడికి నష్టపరిహారం చెల్లించాలని ఆందోళనకు దిగినందుకు యాజమాన్యం, పోలీసులు ఆందోళనను చెదరగొట్టడం సందర్భంగా అతిగా వ్యవహరించడం వల్లనే పోలీస్ లకు కార్మికుల మధ్య జరిగిన ఘటనే తప్ప అది ఉద్దేశ్య పూర్వకంగా జరిగింది కాదని ఆర్ .జనార్ధన్, గంటా నాగయ్య లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,యాజమాన్యమే ఈ ఘటనకు, కార్మికుని మృతికి పూర్తి బాధ్యత వహించాలని అరెస్ట్ చేసిన కార్మికుల్ని తక్షణమే విడుదల చేయాలని, అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని,వలస కార్మికుల కోసం పోలీసులు గాలింపు చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఐఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్,నాగయ్యకు డిమాండ్ చేశారు. కార్మికుని మృతి పై విచారణ చేయడానికి వెళ్ళిన ఐ ఎఫ్ టి యు నాయకులను మూడు రోజులుగా ఫ్యాక్టరీ ఆవరణలోకి రావడానికి వీల్లేదని పోలీస్ లు ఆంక్షలు విధించడాన్ని తీవ్రంగా నిరసించారు. ఫ్యాక్టరీ పై ధర్నాకు దిగారు.
సిమెంట్ ఫ్యాక్టరీ లో చట్టపరమైన రక్షణ, భద్రతా ప్రమాణాలు, ఏ లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు ఏవీ లేకుండా కార్మికులను అతి తక్కువ వేతనాలతో గొడ్డు చాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. ఫాక్టరిలో పనిచేస్తున్న కార్మికుడు చనిపోతే వీక్లి ఆఫ్ లో ఉన్నాడని దబాయిస్తు పోలీస్ వాళ్ళను రక్షణ పెట్టుకొని కార్మికులకు అన్యాయం చేయాచూస్తుందని,సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం చర్యను అన్ని రంగాల కార్మికులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కొనుకుంట్ల సైదులు, కామల్ల శీను, సహాయ కార్యదర్శి దేశోజు మధు, సామ నర్సిరెడ్డి, దాసరి నరసింహ, మామిడాల ప్రవీణ్, ఇందూరు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మడిగలు నిర్మించి ఇవ్వాలని వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



**భువనగిరి,సెప్టెంబర్ 23**

(ప్రజాజ్యోతి)జగదేవపూర్ రోడ్డు వైడింగ్ లో భాగంగా కో- ఆప్ రేటివ్ బ్యాంక్ లో,గల కాలి స్థలంలో డబ్బాల షాప్ వారికి శాశ్వత మడిగెలు నిర్మించి ఇవ్వాలని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే, కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కి పేదవారికి మడి గెలునిర్మించి ఇవ్వాలని తెలిపిన వెంటనే ప్రాను కూలంగా,ఎమ్మెల్యే స్పందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండీ షరీఫ్, కౌన్సిలర్ఎండీ, లయిక్ అహ్మద్,బానోత్ వెంకట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎండీ మజర్ షాదీఖాన చైర్మన్ ఎండీ ఎజాజ్,హీరేకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసి



**వలిగొండ సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ఎగువ ప్రాంతంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలం మీదుగా ప్రవహిస్తున్న మూసి ఉధృతంగా ప్రవహిస్తుంది. మండలంలోని సంగె%శీ% భీమలింగం వద్దగల మూసి లోలెవల్ వంతెన పై నుండి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండగా అధికారులు అప్రమత్తమై ప్రయాణికులకు రాకపోకలు నిలిపివేశారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి : అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎబివిపి జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ మాట్లాడుతూ బతుకమ్మ ప్రత్యేకతలు, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, మహిళా శక్తి ప్రతీకగా ఉన్నదనాన్ని విశదీకరించారు.తెలంగాణ ఆడపడుచులు దేవతా స్వరూపిణులుగా భావించి కుటుంబ శ్రేయస్సు, సుఖశాంతి, ఆయురారోగ్యాలు కోరుకుంటూ ఈ వేడుకను నిర్వహిస్తారని వారన్నారు.బతుకమ్మ పూల పండుగ మాత్రమే కాకుండా, తెలంగాణ జాతి సాంస్కృతిక గుర్తింపుగా నిలిచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణవారు ఏకమై తమ మట్టిమనసు చూపించే వేళగా ఈ పండుగ నిలుస్తుందని వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విశ్వ , నల్గొండ విభాగ్ ప్రముఖ్ ప్రమోద్ , రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఛత్రపతి ,
మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎబివిపి యూనివర్సిటీ అధ్యక్షుడు హనుమాన్, కార్యదర్శి మోహన్, ప్రత్యూష, వెంకటేష్, విజయ్, సాయి, మౌనేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 25న జిల్లా కేంద్రంలో ఎస్కే లతీఫ్ సంతాప సభ విజయవంతం చేయాలి: ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ పిలుపు.. ఎస్కె లతీఫ్ చిత్రం

ఆలేరు, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో 25న సుందరయ్య భవనంలో దివంగత ఆవాజ్ రాష్ట్ర నాయకుడు, ముస్లిం సంచారజాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కే లతీఫ్ సంతాప సభను విజయవంతం చేయాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ తెలిపారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్ కె లతీఫ్ ఆయనగారు జీవితాంతం మైనార్టీల హక్కుల కోసం, సమాజంలో మతసామరస్యం కోసం కృషి చేశారు.



ఆయన సేవలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే సంతాప సభకు లౌకిక, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాల నాయకులు, ఆవాజ్ నాయకత్వం అధిక సంఖ్యలో హాజరు కావాలని ఎంఏ ఇక్బాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి అజ్మత్, ఎండి ఖలీల్, ఎండి మతిన్, ఎండి బద్రు, ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మంతపురి వాసికి తెలంగాణ బుక్ఆఫ్ రికార్డ్స్ గౌరవం

**మంత్రి శ్రీహరి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ప్రసాద్**

ఆలేరు సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి): ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ తన సేవా కార్యక్రమాలతో తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు.



కానిస్టేబుల్‌గా పనిచేస్తూనే పేద కుటుంబాల విద్యార్థులకు ఉచిత సహాయం అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన స్టేట్, సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఆయన ఏర్పాటు చేసిన సైనిక గ్రూప్ (టీజీ, ఏపీ) వాట్సాప్ మాధ్యమం ద్వారా ఇప్పటివరకు ఎనిమిది వేలమందికి పైగా విద్యార్థులకు ప్రోత్సాహం, ఉచిత బుక్స్, షూస్, ట్రైనింగ్ వంటి సదుపాయాలు అందించారు. ఈ కృషితో 175 మంది యువతకు ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా మార్గదర్శనం చేశారు. ప్రసాద్ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్లో ఆయనకు సముచిత స్థానం కల్పించింది. ఈ గౌరవాన్ని యువజన, క్రీడలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా బండారి ప్రసాద్ ముదిరాజ్ స్వీకరించారు. సామాజిక సేవలో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న బండారి ప్రసాద్ ముదిరాజ్‌కు గ్రామస్థులు, జిల్లా ప్రజలు అభినందనలు తెలిపారు.

# కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### కోదాడ కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మ పాటలకు ఆడి పాడిన న్యాయమూర్తులు





**కోదాడ టౌన్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**

కోదాడ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తులు,మహిళా న్యాయవాదులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. ఈ సందర్భంగా సబ్ జడ్జి కే. సురేష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణలో ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పూల పండుగ అని అతివృష్టి, అన్నావృష్టి కలుగకుండా ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని భగవంతుడిని కోరుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కే భవ్య, జూనియర్ సివిల్ జడ్జిలు ఎండి ఉమార్, జాకీయా సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ,రాధాకృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి,పాలేటి నాగేశ్వరరావు, గట్ల నరసింహారావు, ఈదుల కృష్ణయ్య, రంగారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో గంజాయి కలకలం

### బైపాస్ రోడ్డు శివారులో క్వింటన్నర గంజాయి పారేసి వెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

### కోదాడ పోలీసుల తనిఖీలకు బెదిరిపోయి గంజాయి పారేసిన నిందితులు

### కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నేతృత్వంలో తనిఖీ లతో బెదురుతున్న నిందితులు

**కోదాడ టౌన్,సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్ బైపాస్ రోడ్డులో గుర్తు తెలియని నిందితులు క్వింటన్నర గంజాయి భారత్ పెట్రోల్ బంక్ పక్కన మామిడికాయల గోడెం ఖాళీ షెడ్డులో మంగళ వారం తెల్ల వారు జామున పడేసి వెళ్లిన సంఘటన కలకలం రేపుతుంది. కోదాడ



పట్టణ సీఐగా శివశంకర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గంజాయి దందాపై ఆయన ప్రత్యేక నిఘా పెంచారు. నిరంతరం వాహనాల తనిఖీ చేస్తున్నాడంతో నిందితులు బెదిరిపోయి ఈ ఘటనకు పాల్పడినట్లు పలువురు భావిస్తున్నారు. కాగా కోదాడ సీఐ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ముమ్మరం చేశారు గంజాయి రవాణా చేసిన విక్రయించిన వినియోగించిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ఈ వార్త జిల్లావ్యాప్తంగా సంచలనం రేపుతుంది.పోలీసుల భయంతో గంజాయి సంచులను పారేసి వ్యక్తులు పారిపోయిన సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడలో జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో క్వింటన్నర గంజాయిని కోదాడ మీదుగా ప్లాస్టిక్ బస్తాల్లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తరలించే



ప్రయత్నం చేశారు. కోదాడలో పోలీసుల తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలుసుకున్న ఆ వ్యక్తులు భయంతో పట్టణంలోని హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు సమీపంలోని ఓ పెట్రోల్ బంక్ సమీపంలోని మామిడికాయల గోదాంలో పారేసి పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ మార్గంలోని సీసీ కేమెరాల సాయంతో నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

### లబ్ధిదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



**ఆలేరు, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ మంగళవారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయో స్థానిక తహసీల్దార్‌ను అడిగి వివరాలు సేకరించారు. అన్ని ఇండ్ల పనులు వేగంగా సాగుతున్నాయా, బిల్లులు ఎప్పటికప్పుడు లబ్ధిదారుల అకౌంట్‌లలో జమ అవుతున్నాయా లేదా అన్న విషయాన్ని నిరంతరం చెక్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారురాలు గౌరమ్మ ఇంటి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఇసుక ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందని గుర్తుచేస్తూ, ఇటుక ధర ఎంత, మేస్త్రీ కూలీకి ఎంత మాట్లాడారో తెలుసుకున్నారు. గౌరమ్మ ఇంటి పని స్లాబ్ వరకు పూర్తయి, ఇంకా చిన్న చిన్న పనులు మిగిలి ఉన్నందున అవి కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. గృహప్రవేశం ఎప్పుడని కలెక్టర్ అడగగా, దసరా పండుగకు గృహప్రవేశం చేసుకుంటామని, ఆ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కూడా వస్తారని లబ్ధిదారురాలు గౌరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆంజనేయులు, సంబంధిత అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాధ్యత కుటుంబాలకు ఆర్థిక సహాయం

### వి ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ భాస్కర్

**మునుగోడు, సెప్టెంబర్ 24,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని ఉకొండి గ్రామానికి చెందిన మేడి యాదగిరి ప్రమాదవశాత్తు చనిపోయాడని విషయాన్ని తెలుసుకొని %జూాం% ఫౌండేషన్ డైరెక్టర్ భాస్కర్ బాధ్యత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయ10000/- రూపాయలు మరియు క్వింటాల్ బియ్యం ఇవ్వడం జరిగింది అదేవిధంగా మునుగోడు పట్టణ కేంద్రంలో కొద్దిరోజుల క్రితం మరణించిన మెట్టు మారమ్మ వారి కుటుంబ సభ్యులకు కూడాకుపరామర్శించి 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఈ ఎల్ వి ఫౌండేషన్ ద్వారా ప్రతి బాధ్యత కుటుంబాలకు సహాయం అందేలా హామీ ఇచ్చారు కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్ కుమార్, పుల్కరం సైదులు, దుబ్బ అనిల్ ,ఏర్పుల స్వామి, బాలకృష్ణ ,నాతి లింగస్వామి ,అభి ,తదితరులు పాల్గొన్నారు



# పైరవీలకు అడ్డాగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల పిఏలు

## యూరియా కొరతపై మంత్రి ఉత్తమ్ ఎందుకు మాట్లాడటం లేదు

## నీళ్లపై సరైన అవగాహన లేని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి




**పాలకవీడు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా, పాలకీడు మండల కేంద్రం, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కిష్టిపాటి అంజిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన... బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె ఎల్ ఎన్ రెడ్డి. ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ...కమీషన్ల కోసమే జవహర్ జాన్పాడు లిఫ్ట్ వేయాన్ని పెంచడం జరిగిందని,– బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే 70% పనులు పూర్తయ్యాయిని,యూరియా గురించి రైతులు అరిగోస పడుతుంటే కనీసం యూరియాపై రివ్యూ మీటింగ్ పెట్టకపోవడం వెనక మంత్రి ఉత్తమ నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని అన్నారు.యూరియా బస్తాలపై కమిషన్ల కోసం కకృతి పడి, రైతుల్ని పట్టించుకోవడం లేదని,యురియా బస్తాలతో పాటు మిగతా దందాల్లో పిఏలు మునిగి పోతున్నారని,– కృష్ణా జలాలపై గతంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం 750 టీఎంసీలు కావాలంటూ నివేదిక సమర్పించగా.... ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కేవలం 550 టీఎంసీలు చాలు అంటూ కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు.– సమ్మక్క సారక్క ప్రాజెక్టు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ప్రాజెక్టు పూర్తయిందని,ఇప్పుడు ఎన్వోసీ తెస్తానంటూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హడావుడి చేయటం ఆయన అవగాహన రాహిత్యమేనని,కనీసం పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలంతా తీవ్రస్థాయిలో వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు.– ఆల్మట్టి ఎత్తు పెంచితే కింద రైతులకి తీవ్ర స్థాయిలో ఇబ్బంది ఎదురవుతాయి.– ఆల్మట్టిపై గతంలోనే సుప్రీం కోర్టులో వాదోపవాదాలు నడుస్తున్నాయి.ప్రస్తుతం దానిపై మరోసారి రివ్యూ చేసుకుంటే అర్థమవుతుందని అన్నారు.– కెసిఆర్ హయాంలో యూరియా కొరత లేకుండా సవ్యంగా సాగింది.– కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే కనీసం రైతులకు ఎంత మేరా యూరియా అవసరమో తెలుసుకోలేని దీనస్థితిలో ఉండి రైతులని ఆగం చేస్తున్నారని అన్నారు.కాళేశ్వరంపై అవగాహన రాహిత్య మాటలపై ప్రజలందరూ నవ్వుకుంటున్నార ు.ప్రభుత్వపరంగా బీసీ రిజర్వేషన్ 42% కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న తర్వాత మాత్రమే స్థానిక ఎన్నికల్లోకి వెళ్లాలి...పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిచే దమ్ము లేని కాంగ్రెస్ పార్టీ...కండువా కప్పితే పార్టీ మారినట్లు కాదా... బి ఫామ్ ఇచ్చి ఎంపీగా పోటీ చేయించింది కాంగ్రెస్ పార్టీ కాదా.. ఇవన్నీ చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యభిచారం చేస్తుంది.తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కడతాం అనడం హాస్యస్పదంగా ఉంది.4000 పెన్షన్ ఇస్తానంటూ 40 లక్షల మంది వృద్ధులని, వికలాంగులని మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ...– అవగాహన లేని మంత్రులు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇద్దరు ఉన్నారు..– కాళేశ్వరంపై రాద్ధాంతం చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,, మళ్లీ ఇంటర్నేషనల్ కంపెనీకి అప్పజెప్పి అద్భుతంగా తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు..కాళేశ్వరం కూలింది అని ప్రచారం చేసిన మీరే, ఇప్పుడు ఎలా ఆధునికరణ చేస్తారని ప్రశ్నించారు.. ఇట్టి కార్యక్రమంలో పాలకీడు మండల పరిధిలోని మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కమిటీల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బైకని నరేందర్ కు 20 వేల సహాయం

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని చెందిన కాంగ్రెస్ నాయకుడు బైకని నరేందర్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న చలమల కృష్ణారెడ్డి నాలుగు రోజుల క్రితం పరామర్శించి వెళ్లారు. చలమల్ల కృష్ణారెడ్డి పంపించిన 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం కాంగ్రెస్ నాయకులు నరేందర్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కృష్ణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాసమల్ల యాదయ్య, సీనియర్ నాయకులు చిలువేరు నరసింహ, చెక్క నరసింహ, మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, యువజన కాంగ్రెస్ నాయకులు అందే నరేష్ యాదవ్, చింతల లింగస్వామి పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు : ఎస్ఐ యాదగిరి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి ) :**

వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని చౌటుప్పల్ ఎస్ఐ యాదగిరి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో మంగళవారం సాయంత్రం ఏఎస్ఐ జానయ్య తో కలిసి ఎస్ఐ యాదగిరి అన్ని రకాల వాహనాలను తనిఖీ చేశారు. మద్యం, గంజాయి తదితర నిషేధిత మత్తు పదార్థాలు అక్రమంగా కార్లు, బైకులలో తరలిస్తున్నారనే అనుమానంతో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ యాదగిరి




మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిషేధిత మత్తు పదార్థాలను ఉపయోగించవద్దని, అక్రమంగా తరలించవద్దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూబాధితులకు మార్కెట్ విలువ ప్రకారం డబ్బులు చెల్లించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్

**వలిగొండ సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూబాధితులకు ప్రభుత్వం మార్కెట్ విలువ ప్రకారం డబ్బులు చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి జహంగీర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో శివసాయి ఫంక్షన్ హాలులో నిర్వహించిన సిపిఎం మండలస్థాయి శిక్షణ తరగతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్డుకు భూములు కోల్పోయే రైతులవద్ద బలవంతంగా భూసేకరణ చేస్తున్నారని, వెంటనే నిలిపివేయాలని అన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూమికి భూమితో పాటు బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం భూమికి భూమి తోపాటు, భూమివిలువ ఆధారంగా మూడు రేట్లు చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసిన అలైన్మెంట్ మార్చి మరోప్రాంతం గుండా అలైన్మెంట్ మార్చారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల పక్షాన ఉంటామని ప్రస్తుతం మాట మార్చారని అన్నారు. రైతులతో సంప్రదించకుండా గ్రామసభలు నిర్వహించకుండా భూసేకరణ ఎలా చేపడతారని ప్రశ్నించారు. కేవలం కొద్దిమంది ప్రయోజనాలకోసం అలైన్‌మెంట్ మార్పుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కవిడే సురేష్ మాటూరి బాలరాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, ఈర్లపల్లి ముత్యాలు, మెరుగు వెంకటేశం, తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కొమ్మిడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు,మొగిలి పాక గోపాల్,కొండే కిష్టయ్య, కల్కూరి రామచంద్రర్,కర్ణ కంటి యాదయ్య, బుగ్గ చంద్రమౌళి,భూమి మాధవి, భీమనబోయిన జంగయ్య, దొడ్డి బిక్షపతి, గర్దాస్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# తండాల అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలోనే

### పొలాల్లో ఉండాల్సిన రైతులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తోంది

### బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

**మఠంపల్లి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలంలోని బీల్యా నాయక్ తండ పరిధి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ గ్రామాలైన బీల్యా నాయక్ తండా,బాడువ తండ,జామ్లా తండా,కామంచి కుంట తండాల ముఖ్య కార్యకర్తల సమావేశం మఠంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసి ఇట్టి సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ గత 10 ఏళ్లలో తెలంగాణని 13వ స్థానం నుండి దేశంలో మొట్టమొదటి స్థానాన్ని తీసుకొచ్చారు.కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో వరి ధాన్యం 68 లక్షల మెట్రిక్ టన్నులు పండగా కెసిఆర్ నాయకత్వంలో మూడు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి పంజాబ్ రాష్ట్రాన్నే వెనక్కి నెట్టేసి తెలంగాణ అని మొదటి స్థానంలో నిలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి తండాల రూపురేఖల్ని మార్చారు.గత 15 ఏళ్లలో తండాలన్నీ ధాన్యగారాలుగా వెలసిల్లాయి.నాడు రైతే రాజుగా మెలిగి నేడు కాంగ్రెస్ పాలనలో రైతు కుదేలై పొలాన్ని వదిలి అధికారుల చుట్టూ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అరిగోశ పడుతున్నాడు.రైతుకు ఒక్క యూరియా కట్ట కూడా సకాలంలో అందంచలేని పరిస్థితుల్లో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.యూరియా కోసం ప్రాథమిక సహకార సెంటర్ల వద్ద మహిళలు,బడి పిల్లలు,వృద్ధులు,బాలింతలు ఉండాల్సిన దుస్థితి వస్తుందని,నీటి వాటాల విషయంలో ముఖ్యమంత్రి కి మంత్రులకి అసలు అవగాహనే లేదు అని,ధాన్యం కొనుగోలు విషయంలో కూడా పోయినసారి చేతులెత్తేశారు ఈసారి కొంటారన్న నమ్మకం కూడా లేదు అని రైతు లేనిదే దేశం లేదు అలాంటి వ్యవసాయ



రంగాన్ని పూర్తిగా గాడి తప్పించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రశ్నార్థకంగా మిగిల్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం,నాడు పంట పంటకి రైతుబంధు నందిస్తే నేడు ఓట్లకి ఓట్లకి మధ్య అరకొరగా రైతు భరోసా ఇస్తున్నారు.మంత్రులది, ముఖ్యమంత్రులది రాష్ట్రంలో కమిషన్ పాలన నడుస్తోంది అని అందిన కాడికి దోచుకుంటూ ఎవరి ఖజానా వాళ్ళు నింపుకుంటున్నారు అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి బాణోతు జగన్ నాయక్,సీనియర్ నాయకులు కోటా నాయక్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,ఎంపిటిసి పరిధిలోని గ్రామ పార్టీ అధ్యక్షులు,ఆయా కమిటీల సభ్యులు, యూత్ సభ్యులు,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# బుద్ధ వనములో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## బతుకమ్మ సంబరాలలో అధిక సంఖ్యలో పట్టణ మహిళలు

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమైన బతుకమ్మ సంబరాలను





నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రమైన బుద్ధవనంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి,బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పైలాన్ కాలనీ,హిల్ కాలనీల నుండి మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలు తీసుకువచ్చి బుద్ధ వనంలో ఆటపాటలతో గడిపారు.ఈ సంబరాలలో తెలంగాణ సంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల ఆధ్వర్యంలో కళాబృందం బతుకమ్మ పాటలతో అలరించారు.బుద్ధ వనం సిబ్బంది,టూరిజం విజయ విహార్ సిబ్బంది,నందికొండ మునిసిపల్ కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో,తెలంగాణ ఉద్యమకారుడు రమేష్ జీ లో హిల్ కాలనీ మెయిన్ బజార్ కు చెందిన మహిళలు, సమ భావన సంఘ గ్రూపు సభ్యులు బతుకమ్మలను తీసుకువచ్చి ఆటపాటలతో ఆనందంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.బుద్ధ వనంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఉత్తమమైన బతుకమ్మలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను విజేతలకు అందజేశారు.అనంతరం బతుకమ్మలను బుద్ధ వనంలోని లోటస్ పాండ్లో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దవూర తాసిల్దార్ శాంతి లాల్,నందికొండ మునిసిపాలిటీ కమిషనర్ చింతా వేణు, కమలానెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ భాను ప్రసాద్,రెవెన్యూ ఆర్ ఐ దండా శ్రీనివాస్ రెడ్డి,బుద్ధ వనం మీడియా మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామ్%శ్రీ% సుందర్ రావు,బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, సాగర్ ఎస్సై ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా బైరు శంకరయ్య ఏకగ్రీవ ఎన్నిక

**రామన్నపేట మండలం సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో కల్లుగీత సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా దశరథ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగాయి. నూతన అధ్యక్షులుగా బైరు శంకరయ్య, ఉపాధ్యక్షులుగా నోముల సైదులు, కార్యదర్శిగా పబ్బు వెంకటేష్, డైరెక్టర్లుగా నోముల చిన్న నరసింహ, కూనూరు నవీన్, పనసం నరసింహ, బైరు వెంకన్న, బైరు యాదయ్య, పనసం మహేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బైరు శంకరయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, కల్లు గీత సహకార సంఘం బలోపితానికి  కృషి చేస్తూ, అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలియజేశారు.




# వికలాంగుల కు పెన్షన్లు వెంటనే పెంచాల .. మందకృష్ణ మాదిగ

మునుగోడు, సెప్టెంబర్, 24,( ప్రజా జ్యోతి)
మునుగోడు మండల కేంద్రంలోని పి ఆర్ గార్డెన్ లో మంగళవారం రోజున జరిగిన వికలాంగుల సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ వికలాంగుల కు వితంతువులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు వెంటనే 4000 పెన్షన్ నుండి 6000 కు పెంచాలని నరాలు చర్చి బడిన కదలలేని వికలాంగులకు నెలకు 15000 పెన్షన్ ఇవ్వాలని ఇప్పటివరకు అర్హుల పెన్షన్ రానటువంటి వాళ్లకు వెంటనే పెన్షన్స్ సాంక్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ పెన్షన్స్ పెంచని వెడల రాబోయే రోజుల్లో ప్రతి మండలం గ్రామంలోని వికలాంగులు వితంతులు ఆమరణనిరాహార దీక్ష చేస్తారని చెప్పుకొచ్చారువచ్చా ఈ కార్యక్రమానికి వికలాంగుల  అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు  తదితరులు పాల్గొన్నారు



# ఊట్కూరులో గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి :జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి రమేష్



**నిడమానూరు, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి)**

:నిడమానూరు మండలంలోని ఊట్కూరు గ్రామంలోని పశువైద్య ఉపకేంద్రం ఆవరణలో మంగళవారం గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి రమేష్ ,నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యంలు హాజరై య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊట్కూరులో గేదెలకు,పశువులకు సంబంధించిన గర్భకోశ వ్యాధులను నివారణలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, గ్రామ పెద్దలు మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నరేందర్ , చిరంజీవి,మండల పశు వైద్యాధికారి, డాక్టర్ సుధాకర్ నాయక్, పశువైద్యాధికారులు డాక్టర్ మహిపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్. సందీప్ కుమార్ ,పశు గణన సహాయకులు ఎన్. రాహుల్,పి.లోకేష్ రెడ్డి, గోపాల మిత్రులు జే.. బిక్కయ్యా, నాగయ్య, శ్రీను, సత్యనారాయణ, తదితరులున్నారు.

# యూరియా కోసం తప్పని యాతన

## ప్రభుత్వ ప్రకటనలపై రైతుల మండిపాటు

**విజయవాడ,**

ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది యూరియా కొరత తీవ్రస్థాయిలో కనిపిస్తోంది. గతంలో ఎప్పుడు సహకార సంఘ కార్యాలయాలకు మహిళలతో సహా వెళ్లి యూరియా కావాలంటూ లైన్ లో నిలబడిన పరిస్థితులు అంతంత మాత్రమే. కానీ ఈ ఏడాది వ్యవసాయ అధికారులు లెక్కల ప్రకారం ... అవసరానికి మించి అమ్మకాలు చేసినట్లు– చెబుతుండగా, మరోవైపు రైతులు మాత్రం యూరియా లేదంటూ ఆందోళన చేస్తున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. అసెంబ్లీలో సైతం మంత్రి అచ్చన్నాయుడు యూరియా కొరత లేదన్నారు. కావాలనే గందరగోళం సృష్టిస్తున్నారని చెప్పారు. కానీ ఈ పరిస్థితి మంగళవారం పలు గ్రామాల్లో నెలకొంది. రైతులు వేలల్లో ఉండగా, యూరియా కట్టలు మాత్రం వందల్లో సరఫరా జరిగింది. ఈ విషయమై అక్కడ వైసిపి నాయకులు మాట్లాడుతూ ... అధికారులు కాకి లెక్కలు చెబుతున్నారని ఆగ్రహించారు. వాస్తవ పరిస్థితులు చూస్తే యూరియా అవసరమైన స్థాయిలో సరఫరా జరిగితే రైతులు ఎందుకు రోడెక్కుతారని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే ఎక్కడైనా యూరియా అంటూ ఆందోళన చేస్తుంటే కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వం ఆదేశిస్తుందంటూ, ఉమా ఆవేదన చెందారు.

# కులగణన తేల్చాకే స్థానిక పోల్స్..

**తెలంగాణ ప్రభుత్వానికి కవిత డిమాండ్**

**స్థానిక ఎన్నికల ముందే కులగణన వివరాలు ప్రకటించాలన్న కవిత**

**బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపణ**

**గ్రామ పంచాయతీల వారీగా వివరాలు వెల్లడించాల్సిందేనని డిమాండ్**

**రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు అన్యాయం జరుగుతుందన్న కవిత**

**హైదరాబాద్,**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించడానికి ముందే, రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే వివరాలను ప్రతి గ్రామ పంచాయతీ వారీగా బయటపెట్టాలని ఆమె మంగళవారం డిమాండ్ చేశారు. కులగణన సర్వే వివరాలను రహస్యంగా ఉంచి, బీసీ రిజర్వేషన్లను తమకు అను కూలంగా ఖరారు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె ఒక పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలమైన ప్రాంతాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసుకునేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆమె విమర్శించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం హడావుడిగా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కవిత హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించేలోపే కుల గణన వివరాలను బహిర్గతం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపి ంచుకోవాలని ఆమె అన్నారు. "బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రిజర్వేషన్లు పెరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని కవిత తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న కారణంతో బీఆర్ఎస్ అధినేత, ఆమె తండ్రి కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత, తెలంగాణ జాగృతి కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. కాగా, ఆమె మంగళవారం మంచిర్యాల జిల్లాలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కూడా ఆమె పాల్గొన్నారు.

# అమెరికాకు గుడ్ బై చెప్పండి...

**భారతీయ నిపుణులకు బెటర్ వర్క్ వీసాలు ఆఫర్ చేస్తున్న ఐదు దేశాలు**

**అమెరికాలో హెచ్-1బీ వీసాకు లక్ష డాలర్ల ఫీజు నిబంధన**

**భారతీయ నిపుణులకు పెరిగిన ఆర్థిక భారం**

**ప్రత్యామ్నాయ దేశాల వైపు దృష్టి సారిస్తున్న ఉద్యోగార్థులు**

**కెనడా, జర్మనీలలో సులభతరమైన వీసా, శాశ్వత నివాస అవకాశాలు**

**పన్ను రహిత జీతాలతో ఆకర్షిస్తున్న యూఏఈ**

**ఆసియాలో సింగపూర్, ఆస్ట్రేలియాలలోనూ మెరుగైన అవకాశాలు**

**హైదరాబాద్**

అమెరికాలో ఉద్యోగం సాధించి స్థిరపడాలనే ఎందరో భారతీయ నిపుణుల ఆశలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన గట్టి దెబ్బ కొట్టింది. హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలుగా మారింది. దీంతో అమెరికాలో ఉద్యోగం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో, నైపుణ్యం కలిగిన భారతీయులు ఇతర దేశాల వైపు చూస్తున్నారు. మెరుగైన అవకాశాలు, సులభమైన వీసా నిబంధనలు అందిస్తున్న పలు దేశాలు వారికి ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి.

### కెనడా, జర్మనీలలో విస్తృత అవకాశాలు:

ప్రస్తుతం భారతీయ నిపుణులకు అత్యంత ఆకర్షణీయమైన దేశంగా కెనడా నిలుస్తోంది. అక్కడి ఫెడరల్ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్ ద్వారా విదేశీ నిపుణులు సులభంగా వర్క్ వీసా పొందవచ్చు. ముఖ్యంగా ఐటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉండటం, శాశ్వత నివాసం (పీఆర్) ప్రక్రియ కూడా సులభతరం కావడంతో చాలామంది కెనడాను ఎంచుకుంటున్నారు. యూరప్‌లో ఆర్థికశక్తిగా పేరొందిన జర్మనీ కూడా నిపుణులకు మంచి గమ్యస్థానంగా ఉంది. ముఖ్యంగా తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ఇక్కడ ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. జాబ్ సీకర్ వీసాతో ఆరు నెలల పాటు అక్కడే ఉండి ఉద్యోగం వెతుక్కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగం లభించగానే దాన్ని వర్క్ పర్మిట్‌గా మార్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్ బ్లూ కార్డ్ ప్రోగ్రామ్ కూడా జర్మనీలో పనిచేయడానికి మార్గం సుగమం చేస్తోంది.

### ఆసియా, ఆస్ట్రేలియాలో ఆకర్షణీయమైన ప్యాకేజీలు:

ఆసియాలోనే మంచి అవకాశాలు కోరుకునే వారికి సింగపూర్ సరైన ఎంపిక. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి 'ఎంప్లాయ్‌మెంట్ పాస్ (ఈపీ)' ద్వారా వీసా ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఇక్కడ జీతాలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉండటం మరో ప్రత్యేకత. మధ్యప్రాచ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) భారతీయులకు మరో గొప్ప అవకాశం. ఇక్కడ వీసా ప్రక్రియ చాలా సులభం, పైగా ఆదాయపు పన్ను లేకపోవడం అతిపెద్ద ప్రయోజనం. ఐటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగాలు అధికం. భారతదేశానికి దగ్గరగా ఉండటం, పన్ను రహిత జీతం వంటి కారణాలతో యూఏఈ వైపు మొగ్గు చూపుతున్నారు. అదేవిధంగా, ఆస్ట్రేలియా కూడా మెరుగైన జీవన ప్రమాణాలు, అనుకూలమైన పని వాతావరణంతో నిపుణులను ఆకర్షిస్తోంది. జనరల్ స్కిల్డ్ మైగ్రేషన్ (జీఎస్ఎం) ప్రోగ్రామ్ ద్వారా నైపుణ్యం కలిగిన వారికి మార్గం సులభం. ఐటీ, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్, విద్య వంటి రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మొత్తంగా, అమెరికా కొత్త నిబంధనల నేపథ్యంలో భారత నిపుణులు తమ కెరీర్ ప్రణాళికలను మార్చుకుంటూ, స్వాగతం పలుకుతున్న ఇతర దేశాల్లో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు.

# హెచ్1బీ వీసా ఫీజు పెంపు.. ట్రంప్, నవారోపై శశిథరూర్ విమర్శలు

అమెరికా అధిక సుంకాల తర్వాత హెచ్-1బీ వీసాల ఫీజును పెంచడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ రాజకీయ కారణాలతోనే ఇలాంటి నిర్ణయాలు తీసుకుం టున్నారని ఆయన ఆరోపించారు. సుంకాలు, వీసాల ఫీజు పెంపు వంటి అంశాలు అమెరికాలోని సమస్యలను పరిష్కరించగల మాయా సాధనాలు అని ట్రంప్ భావిస్తున్నారని విమర్శించారు. ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అన్నారు. హెచ్-1బీ వీసాల కారణంగా ఎక్కువ వేతనాలు తీసుకునే అమెరికన్ల కంటే తక్కువ వేతనాలు జీతాలు తీసుకునే భారతీయుల వైపే అమెరికా కంపెనీలు మొగ్గు చూపుతున్నాయని శశిథరూర్ అన్నారు. ఫీజును లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వారు మాత్రమే అమెరికాకు వస్తారని వారు భావిస్తున్నారని ఎంపీ విమర్శించారు. అయితే ఈ నిర్ణయం వెనుక ట్రంప్ లాజిక్ ఏమిటో, ఇది నిజంగా సాధ్యమవుతుందా అనేది తనకు అర్థం కావడం లేదని శశిథరూర్ అన్నారు.